ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 15 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 7

ఆ పార్టీ ఈ పార్టీ తిరిగివచ్చిన వాళ్లకు



# మంత్రి పదవులా?

పదేండ్లు కష్ట పడ్డ నాకు మీరు ఇచ్చే బహుమతి ఇదేనా...!

2




## రాజీవ్ యువ వికాసం పథకం

# గడువు పెంపు

**నిరుద్యోగులకు ప్రభుత్వం భారీ శుభవార్త**

**ఈనెల 24 వరకు దరఖాస్తులు స్వీకరణ**

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):** నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాజీవ్ యువ వికాసం పథకం గడువు పెంచింది. ఈనెల 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొంది. ఈ మేరకు సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఆర్థికంగా వెనుకబడిన యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన ప్రతీ నిరుద్యోగికి రుణాలు అందజేయనున్నది. మొత్తం 4,42,438 మంది లబ్ధిదారులకు రూ.8,083.23 కోట్లు ఇచ్చేందుకు రెడీ అయ్యింది. అయితే టెక్నికల్ ఇష్యూ వల్ల అనేకమంది దరఖాస్తూ చేసుకో లేకపోయారని గడువు పెంచాలని పెద్ద ఎత్తున డిమాండ్స్ వచ్చాయి. ఆదివారం ఎన్ఎస్‌యూఐ నేతలు సైతం సీఎం రేవంత్ రెడ్డిని విజ్ఞప్తిని చేశారు. దీంతో గడువు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

**రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు సాయం**

రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హులైన నిరుద్యోగులు ..మిగతా 2లో

## మంచిర్యాలలో డిప్యూటీ

# సీఎం భట్టి విక్రమార్క




## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల ఐబీ స్థలంలో నిర్మిస్తున్న మాతా,శిశు , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సందర్శించారు. అంబెడ్కర్ విగ్రహం ఆవిష్కరణ అనంతరం పక్కనే మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించారు. ఆసుపత్రి ఎలా ఉండబోతోందో ఎమ్మెల్యే మంత్రులకు వివరించారు. మాతా శిశు ఆసుపత్రి గోదావరి సమీపాన కట్టవద్దని కోరినా గత పాలకులు వినిపించుకోలేదని భట్టి అన్నారు. పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఐబీ స్తలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చామని అనుకున్నట్లే నిర్మాణం ప్రారంభించామని తెలిపారు.ఏడాదిలోపు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాపాలనను తీసుకువచ్చామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంచిర్యాల లో ఐటీ పార్కు కు నిధులు కేటాయిస్తామని చెప్పారు. మంచిర్యాల ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పాల్గొనగా, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ అధ్యక్షత వహించారు.ప్రాణ హిత, చేవెళ్ల నీటి ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు, ..మిగతా 2లో

# అంబేద్కర్ వల్లే ఎమ్మెల్యేను అయ్యా

**రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతోనే**

**అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పుణ్యం వల్లనే ఎమ్మెల్యేగా మాట్లాడుతున్న**

**అంబేద్కర్ సంఘ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**

**బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్**

**బోథ్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలో సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ క్రమంలో నే అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం పంచశీల్ ను సంఘ సభ్యులతో కలిసి సంభోదించారు. తదనంతరం గత బీఆర్ఎస్ ప్రభుత్వం బోథ్ పట్టణంలో మంజూరు చేసిన అంబెడ్కర్ సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆనాడు రాజ్యాంగం రాసి పౌరులకు ఓటు హక్కు కల్పించకపోయి ఉంటే తాను ఎమ్మెల్యే ..మిగతా 2లో



## రాజ్యాంగం కల్పించిన హక్కులను

# సద్వినియోగం చేసుకోవాలి

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**అదిలాబాదులో అధికారికంగా ఘనంగా అంబేద్కర్ జయంతి**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే,**

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి) దేశంలో అట్టడుగు వర్గాల అ భ్యున్నతికి కృషి చేస్తూనే అన్ని వర్గాల ప్రజలు సమైక్యంగా ఉం డాలనే సంకల్పంతో భారత రా జ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూ పిన బాటలో ప్రతి ఒక్కరు న డుచుకోవాలని, ఆయన ఆశ య సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం లో కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని ఆదిలాబాద్ పార్ల మెంటు సభ్యులు గోడం నగేష్ పిలుపునిచ్చారు. బడుగు బల హీన వర్గాల హక్కుల కోసం డా క్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూ పొం దించిన రాజ్యాంగం ..మిగతా 2లో



# మంచిర్యాలలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి...



తాగునీరు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మంచిర్యాల వచ్చిన భట్టి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. బీఆరెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తామని భరోసాను ఇచ్చారు. మంచిర్యాల నియోజకవర్గంపై తనకు ఎంతో మమకారం ఉందని తన నియోజకవర్గ ము మధిర ఎంతో ఈ సెగ్మెంట్ అంతే ఇష్టమన్నారు. ప్రేమ్ సాగర్ రావుతో ఉన్న సాన్నిహిత్యంతో అభివృద్ధి కి తప్పకుండా సహకరిస్తామని అన్నారు. 765 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని కొనియాడారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేసిన సంచలన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. సోమవారం హైస్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి ,శ్రీధర్ బాబు సమక్షంలో మంత్రి పదవి తన కాకుండా పార్టీ ఫిరాయింపు వలస వాదులకు ఇస్తే ఉమ్మడి ప్రజల గొంతుకోసినట్లేనని అన్నారు. మంచిర్యాల పోరాటాలగడ్డ అన్యాయం జరిగితే ఉద్యమిస్తారని అన్నారు. బీజేపీ, బీఆరెస్ పార్టీల చుట్టూ తిరిగిన వారిని అందలం ఎక్కించవద్దని కోరారు. అన్యాయం జరిగితే దేనికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. అంబెద్కర్ జయంతి పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన అంబెద్కర్ విగ్రహాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. సోమవారం మధ్యాహ్నం మంచిర్యాల వచ్చిన భట్టి సహచర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , ఖానాపూర్ ఎమ్మెల్యే హెడ్మా బొజ్జులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం భట్టి, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే, డీసీపీ భాస్కర్ అంబెద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కాంగ్రెస్ శ్రేణులు, దళిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి కలెక్టర్ కార్యాలయం సమీపంలోకి హెలికాప్టర్ లో వచ్చిన భట్టి, శ్రీధర్ బాబులకు కలెక్టర్ కుమార్ దీపక్ ఎమ్మెల్యే స్వాగతం పలికారు.



## అంబేద్కర్ వల్లే ఎమ్మెల్యేను అయ్యా

మొదటి పేజీ తరువాయి...

అయ్యేవాడిని కాదని అన్నారు. అందరికి సమాన హక్కులు ఉండాలని రాజ్యాంగం రాసిన గొప్ప నాయకులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ పార్టీ ఈ పార్టీ తిరిగివచ్చిన వాళ్లకు మంత్రి పదవులా...?

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** అంబేద్కర్ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి వచ్చి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణతో పాటు పలు కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు.అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహించిన సభకు హాజరై తమ సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు.ఈ క్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మంత్రి పదవి పై భావోద్వేగంతో కూడిన పలు ఆసక్తికర వాఖ్యలు చేసారు. మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మంత్రి శ్రీధర్ బాబు నీ ప్రసంగానికి ఆహ్వానిస్తుండగా ఆకస్మాత్తుగా వచ్చి ప్రేమ్ సాగర్ రావు సురేఖ నుండి మైక్ తీసుకొని సారీ ఫర్ ద డిస్టర్బెన్స్ అంటూ తన ప్రసంగంలో ఆ పార్టీ ఈ పార్టీ నుండి తిరిగి వచ్చిన నాయకులకు మంత్రి పదవి కట్టబెట్టాలని చూస్తున్నారు.మరి కష్టకాలంలో ఉన్న పార్టీకి అండగా ఉండి పార్టీ మనుగడ కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కొరకు నిరంతరం శ్రమించిన నాకు మీరు ఇచ్చే బహుమతి ఇదేనా అంటూ, జిల్లాలో నాతోపాటు కార్యకర్తలు ఎనలేని శ్రమ చేశారని, నా గొంతు కోస్తే పర్వాలేదు కానీ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల గొంతు కోస్తే సహించేది లేదని కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానానికి ఈ సభ నుండి ఒక హెచ్చరిక జారీ చేశారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు చేసిన ఈ వాఖ్యలపై రాష్ట్ర నాయకత్వం, జాతీయ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి మరి.

## రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...



మనకెన్నో అవకాశాలు కల్పించిందని, వాటిని సద్వి నియోగం చేసుకొని ఆర్థికం గా అభివృద్ధి చెందాలని పార్లమెంట్ సభ్యులు గేడెం నగే ష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. అంబే ద్కర్ జయంతి సందర్భంగా ఆ యన విగ్రహానికి పూలమాల లు వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రపంచంలో ఎ క్కడా లేని రాజ్యాంగం భారత దేశంలో ఉందని ఆయన అ న్నారు. అంబెద్కర్ జయంతిని పల్లె పట్నం అనే తేడా లేకుండా జరుపుకోవడం సంతోషంగా ఉందని, అంబేద్కర్ ఆశయా లను కొనసాగించేలా దేశ ప్రధా ని నరేంద్ర మోదీ కృషి చేస్తు న్నారని ఆయన అన్నారు అం బేద్కర్ ఆశయాలను ఆచరణ లో పెట్టాల్సిన బాధ్యత మన పై న ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు బ్రహ్మానంద్,ఆకుల ప్రవీణ్, సుభాష్, దరం పాల్, సతీష్, మహేందర్, జోగురవి, వేద వ్యాస్, కృష్ణ యాదవ్, సూర్య, కిరణ్,ముకుందరావు తదితరులున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం గడువు పెంపు

మొదటి పేజీ తరువాయి...

రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం పొందవచ్చు. ఇందులో 60% నుంచి 80% వరకు సబ్సిడీ ఉండనుంది.

**స్కీమ్‌కు కావాల్సిన పత్రాలు**

ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు, క్యాస్ట్ అండ్ ఇన్‌కమ్, పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్,పట్టాదారు పాస్‌బుక్, దివ్యాంగులైతే సదరం సర్టిఫికెట్, దరఖాస్తుదారుడి ఫొటో.



## అనగారిన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి)** తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని అంబెద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల అధ్యక్షులు చిలుక రాజ నర్సు, కుంభాల రాజేష్, నాయకులు మల్లారపు చినరాజం, చిలుముల శంకర్, రత్నం ఐలయ్య, గోమాస రాజం, మిట్టపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి కోర్టు పరిధిలో జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అంకెమ్ శివ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలను కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి)**రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు తాండూరు మండల కేంద్రం ఐ బి చౌరస్తాలో బాబాసాహెబ్ చిత్రపటానికి ఉద్యోగ ఉపాధ్యాయ కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడిగా పరిగణించబడతరని చదువు మనల్ని జ్ఞానవంతులను చేస్తుంది – జ్ఞానం మనకు స్వేచ్ఛనిస్తుందని అన్నారని అన్నారు,



## లక్షెట్టిపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** లక్షెట్టిపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముల్కల రాందాస్, బైరం రవి ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ నుంచి ఉత్కూర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ.... రాజ్యాంగాన్నిపరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత, కలసికట్టుగా పోరాడుదాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నాము,అని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.... ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముల్కల రామదాసు, బైరం రవి, సీనియర్ నాయకులు దమ్ము నారాయణ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో అరుదైన శస్త్ర చికిత్స



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) జిల్లా కేంద్రంలోని సతీష్ గ్యాస్ట్రో, లివర్ ఆసుపత్రిలో 3 సంవత్సరాల చిన్నారికి ఆసుపత్రి వైద్యుడు గడిగొప్పుల సతీష్ చందర్ అరుదైన వైద్య చికిత్సను అందించారు. ఆ చిన్నారి కడుపులో నుంచి బటన్ బ్యాటరీని తీసి పునర్జన్మను ప్రసాధించారు. వివరాల్లోకి వెళ్తే శ్రీరాంపూర్ కు చెందిన సిరిపురం రాజ్ కుమార్-మౌనిక దంపతుల కుమారుడు ఆదిత్య (3) గత రెండు నెలల నుంచి తినడంలో, మింగడంలో ఇబ్బంది పడటంతో పాటు కడుపులో మంట, నొప్పితో ఇబ్బంది పడుతున్నాడు.  దీంతో ఆ బాలుడిని గత రెండు నెలల నుంచి పలు ఆసుపత్రుల్లో చూపించినా నయం కాకపోవడంతో సతీష్ గ్యాస్ట్రో, లివర్ ఆసుపత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యుడు సతీష్ చందర్ బాలుడికి ఎండోస్కోపీ చికిత్స చేయగా కడుపులో అల్సర్ ఉన్నట్లు గుర్తించారు. అల్సర్ ఉన్న భాగం వద్ద క్షుణ్ణంగా పరిశీలించగా బటన్ బ్యాటరీని గుర్తించి బయటకు తీశారు. ఇలాంటి కేసుల్లో సరైన సమయంలో గుర్తించకుంటే ఆలస్యమైన కొద్ది ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతాయని, కానీ అదృష్టవశాత్తు బాబుకు ఏం కాలేదని, బ్యాటరీని బయటకు తీసి, కడుపులో అల్సర్ నయం కావడానికి చికిత్సలు అందించామని వైద్యుడు తెలిపారు. తమ బాబుకు చికిత్సలందించి కాపాడిన వైద్యుడికి ఆ బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

వాంకిడి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి ) కుంరం భీమ్ ఆసిదాబాద్ జిల్లా బంబారా గ్రామ శివారులో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. వాంకిడి ఏఎస్ఐ పోశెట్టి తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండలం ఖేడేగాం గ్రామానికి చెందిన ఆత్రం సోనేరావు,మరో ద్విచక్రవాహనంపై మడావి దౌలత్ రావు , మడావి జాముని, జంగుబై తో కలసి వాహనంపై గణేష్ పూర్ పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా జాతీయ రహదారిపై బంబార గ్రామ శివారులో పక్క పక్కన నుండి వెళ్తుండగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న వాంకిడి ఏఎస్ఐ పోశెట్టి అక్కడికి చేరుకొని గాయపడిన ముగ్గురిని చికిత్స కోసం 1033 జాతీయ రహదారి అంబులెన్స్ వాహనంలో ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్సై పోశెట్టి తెలిపారు.

## పదోన్నతి పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం





వాంకిడి, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి ) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పదోన్నతి పొందిన  వాంకిడి మండలానికి చెందిన ఇద్దరు పోలీసు అధికారులకు అంబేద్కర్ జయంతి సందర్భంగా బుద్ధ విహార్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. వాంకిడి పోలీస్ స్టేషన్లో ఎఎస్ఐ గా విధులు నిర్వహించిన జాడి శ్యామ్ రావు ఇటీవల ఎస్ ఐ గా పదోన్నతి పొందగా ఇదే మండలంలోని సరాండి గ్రామానికి చెందిన దుర్గం తిరుపతి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పద్ధతి పొందగా వీరిని భారతీయ బౌద్ద మహా సభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ జాడి శ్యామ్ రావు విధి నిర్వహణలో ఎంతో ఓర్పుతో వ్యవహరించే వారని ప్రజల మన్ననల తోపాటు ఉన్నత అధికారుల మెప్పు పొందడం వల్ల ఉన్నంత స్థితికి చేరుకున్నారని ,అలాగే దుర్గం తిరుపతి కూడా తన విధి ధర్మాన్ని చక్కగా నిర్వర్తించడం వల్ల ఈ రోజు పదోన్నతి పొందారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు హొండ్రే గోపినాథ్,బౌద్ధ సంఘం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ సంఘం కోశాధికారి ఉప్రే విజయ్, ఎస్ ఎస్ డి బాధ్యులు దుర్గం సందీప్,నాయకులు రోషన్ ఉప్రే,అరుణ్ ప్రసాద్, ఉప్రే,బల్వంత్, దుర్గ మనోజ్, నాగ్సేన్, నూతన్, తదితరులు పాల్గొన్నారు



## పత్రాలు లేకున్నా పరేషాన్..

### చెన్నూరులో బీజేపీ నాయకుడి ఆగడాలు

### ఓ వ్యక్తి స్థల ఆక్రమణకు విశ్వ ప్రయత్నం

### పిర్యాదు చేసినా స్పందించని అధికార యంత్రాంగం

ప్రజాజ్యోతి ఏప్రిల్ 14(చెన్నూరు) ధ్రువీకరణ పత్రాలు లేనప్పటికీ చెన్నూరు పట్టణంలోని ఓ వ్యక్తికి సంబందించిన భూమిని ఆక్రమించేందుకు చెన్నూరు పట్టణానికి చెందిన ఓ బీజేపీ నేత చేస్తున్న ఆగడాలు ఆలస్యంగా వెలుగు చూసాయి. చెన్నూరు శివారు సర్వే నెం 992లో గల 3గుంటల స్థలం గత కొద్ది ఏళ్ల క్రితం పట్టణానికి చెందిన బాసింగాల భద్రయ్య కొనుగోలు చేయగా, అట్టి స్థలాన్ని ఆక్రమించేందుకు గానూ చెన్నూరు పట్టణానికి చెందిన ఓ బీజేపీ నేత విశ్వ ప్రయత్నం చేస్తూ, భూ యజమాని బాసింగాల భద్రయ్యను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ భూమి చుట్టూ అతను ఏర్పాటు చేసుకున్న హద్దులను తొలగిస్తున్నట్లు సోమవారం రోజున బాధితుడు బాసింగాల భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ నాయకుడు చేస్తున్న ఆగడాలను గూర్చి స్థానిక పోలీసులకు పిర్యాదు చేస్తున్నా ఫలితం లేకుండా పోతుందని, గత సీఐ రవీందర్ అక్రమార్కుల పక్షాన నిలిచి అతని పట్ల బెదిరింపులకు పాల్పడినట్లు భాదితుడు భద్రయ్య తెలిపారు. ఇటీవలే ఏర్పాటు చేసిన హద్దులను సైతం అట్టి బీజేపీ నాయకుడు సోమవారం రోజున రాత్రికి రాత్రే తొలగించాడని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనకు న్యాయం చేసి ఆక్రమణకు యత్నిస్తున్న బీజేపీ నాయకుడిపై చర్యలు తీసుకువాలని భాదితుడు భద్రయ్య అధికారులను కోరుతున్నాడు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

జైనూర్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనుర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో మండల నాయకులు  ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించి.  కాం బ్లే  బాబాసాహెబ్ నూతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పలువురు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు బాబాసాహెబ్ మాట్లాడుతూ సభ్య సమాజం కోసం కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తానని సమాజంలో విద్య, సమాజాభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 14( ప్రజాజ్యోతి): బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, సమ సమాజ స్థాపకుడు భారత రాజ్యాంగ నిర్మాత భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగ క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జి రాజు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి  జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన సమాజం కోసం చేసిన సేవలను కొనియాడరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదర్శప్రాయుడు.. అంబేద్కర్

**ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అందించిన అంబేద్కర్**

**నవభారత నిర్మాత**

**అపార మేధా సంపత్తి కలిగిన మేధావి**

**గొప్ప ఆర్థిక వేత్త రాజనీతిజ్ఞుడు తత్వవేత్త**

**అందరికీ హక్కులను అందించిన దార్శనికుడు**

**బోథ్, ఎంపీడీవో ఎల్ రమేష్**

**బోథ్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎల్ రమేష్ మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు అంబేద్కర్ మహానీయుడని పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలోనే ఏ దేశానికి లేని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందని కొనియాడారు. అపర మేధావి గొప్ప మేధాసంపత్తి కలిగిన మహోన్నత వ్యక్తి అని పొగిడారు. ముఖ్యంగా నవభారత నిర్మాత దేశానికి రాజ్యాంగాన్ని అందించి మార్గాన్ని చూపిన మహానీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బజార్హత్నూర్ గ్రామ వాసులు

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14** నేరడిగొండ పట్టణ కేంద్రంలోని ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో బజార్ హత్నూర్ కేంద్రానికి చెందిన కాలనీ వాసులు ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు...చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా రంజక పాలన మరియు ఆడే గజేందర్ బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న తీరు పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్లనే బోథ్ నియోజకవర్గం వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బోథ్ నియోజకవర్గంలోని గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు ఖచ్చితంగా ప్రజా ప్రభుత్వం అన్ని విధాలు మరియు బజార్హత్నూర్ గ్రామంలో మహాలక్ష్మి గుడికి మూడు లక్షల రూపాయలు అభివృద్ధికి చేస్తామని తెలియజేశారు చేరిన వారిలో అల్లం భూమన్న, మేదరి రాజన్న, బలెరావు రాములు,ఎస్ ఉషాన్న, గంగాధర్,వందన బై, పోసాని, నర్సమ్మ, శకుంతల, సాగర్ బై తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దయ సాగర్, బోథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, యువనాయకులు యండి సద్దాం,ముక్తియార్,మనోజ్,మౌలానా, అశోక్ పాల్గొన్నారు

# కన్నుల పండుగలా మహనీయుడి జయంతి వేడుకలు





**ప్రజాజ్యోతి, ఏప్రిల్ 14 (చెన్నూర్)** చెన్నూర్ పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంగణంలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా పలు పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ ఉత్సవాలను రాజకీయ, కుల, మత భేదాలకు అతీతంగా, అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామూహికంగా నిర్వహించడం విశేషం. సమ సమాజ స్థాపనకై తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తగరం చిరంజీవి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ జీవితమంతా అణగారిన వర్గాల హక్కుల కోసం సాగిన పోరాటమే సమాజంలో ఉన్న అన్యాయాలను ఎదిరించి, సమానత్వానికి బాటలు వేసిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. అక్షరమే ఆయుధమని నమ్మిన ఆయన, విద్య ద్వారా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారని, అంబేద్కర్ కేవలం దళితుల నాయకుడే కాక, దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలకు దిశానిర్దేశం చేసిన గొప్ప ఆచార్యుడని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించి అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర అమోఘమని నేటి యువత అంబేద్కర్ సిద్ధాంతాలను అర్థం చేసుకొని, వాటిని ఆచరించాలని, అభివృద్ధికి మార్గం చదువులో ఉందన్న ఆయన బోధనలను మనం నిత్యం గుర్తు చేసుకోవాలని చిరంజీవి సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, యువత, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. స్థానికంగా సేవలందిస్తున్న పలువురు ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు కూడా హాజరై ప్రసంగించారు. ఈకార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది. సమాజాన్ని ఒక్కటిగా చేర్చే మహానుభావుడి జయంతిని ఇంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



## అలుపెరుగని పోరాట యోధుడు అంబెడ్కర్

**ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 14(చెన్నూర్)** సమ సమాజ స్థాపనకై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం రోజున భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకుడు మంతెన సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తి అంబేద్కర్ అని, ఆలోచనలే ఆదర్శమని, సమాజంలోని దురహంకారంపై సమసమాజ ఆశాజ్యోతి, అలుపెరుగని పోరాట యోధుడు, కార్మికుల హక్కులు, అన్ని వర్గాల పేద దళిత, బహుజన వర్గాల ప్రజల కోసం తన జీవిత కాలం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తిగా ఈ సమాజం చూడాలని ఆయన సూచించారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని ఈ సమాజంలోని ప్రజలందరి వాడని, ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం రాసిన గొప్ప వ్యక్తి, ప్రజల హక్కులు కాపాడిన మహోన్నత వ్యక్తి తన జీవితమంతా అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తని, జాతీయ ఉద్యమంలో, అంబేద్కర్ తన జీవితంలో చిన్నప్పటినుంచి సమాజంలోని అనేక అవమానాలు ఎదురైన వెనుదిరగక వాటిని అంబేద్కర్ ఎదుర్కొన్నారు అని వివేక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంబేద్కర్ ప్రపంచ మేధావి: ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**కడెం,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్ట ర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్ర పంచ మేధావి అని, ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్క రు కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అ న్నారు. సోమవారం కడెం మం డలంలోని నవాబ్ పేట గ్రామ పంచాయతీ పరిధిలోగల లక్ష్మి పూర్,గ్రామంలో అంబేద్కర్ జై భీమ్ యూత్ వెల్ఫేర్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ అంబేద్కర్ విగ్రహంను మండ ల నాయకులతో కలిసి ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆ విష్కరించారు. ఈ సం దర్భం గా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన ఘణం గా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ భారత రాజ్యాంగాన్ని ర చించి దేశ ప్రజ లందరికీ సమా న అవకాశాలు కల్పించిన మ హనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా లక్ష్మి పూర్ అంబే ద్కర్ యూత్ వెల్ఫేర్ సభ్యు లు, మహిళలు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొ జ్జుపటేల్ ను, ఖానాపూర్ ఏ ఎంసీ చైర్మన్ పడిగేల భూషణ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఏ ఎం సీ చైర్మన్ పడిగల భూ షణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నా యకులు పి సతీష్ రెడ్డి, మం డల అధ్యక్షుడు మల్లేష్ యా దవ్, యూ త్ కాంగ్రెస్ కడెం మండల అధ్యక్షుడు రేంకల శ్రీ నివాస్, క డెం మాజీ వైస్ ఎం పీపీ కట్ట శ్యాంసుందర్,టి. సత్త న్న, టి శంకర్, రమేష్ పి, విజ య రాజన్న, అంబేద్కర్ యూ త్ సభ్యులు, గ్రామస్తులు పా ల్గొన్నారు.

## చేతికి వచ్చిన జొన్న పంట అగ్గిపాలు

**విద్యుత్ షాక్ సర్క్యూట్తో చేతికి వచ్చిన జొన్న పంట అగ్గి పాలు**



**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14** బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన రైతులు కళ్లెం విట్టల్, కళ్లెం భూషణ్ వారి పొలంలో రబీ సీజన్లో రెండు ఎకరాలలో జొన్న పంట వేశారు. ఈపంట కాపుకు వచ్చి ఒకటి రెండు రోజులలో కోత కొద్దామనే లోపు కరెంటు ప్రమాదం కు గురి అయి సోమవారం రోజు .జొన్న చేను కాసలిపోయింది. జొన్న కంకులు కాలి భూడిద మిగిలింది అని రైతులు వాపోయారు.రైతుల చేను మద్యల నుంచి జాతర్ల ఫీడర్ కు 11 కే వి విద్యుత్ లైన్ వెళు ్లటతో నిన్నటి గాలి దుమారానికి తీగలు రాపికిడికి గురై ఈ ప్రమాదం సంబవించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం రైతుల పంట నష్టం పోయిన దనికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నారు. సుమారు రూపాయలు 1,20,000 వరకు నష్టం జరిగినట్లు అంచనా.



## రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదు

### అంబేద్కర్ ఆశయాలతో ముం దుకు సాగుతున్న ప్రధాని నరేం ద్ర మోదీ
### జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి) రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎ వరికి లేదని, అది దేశ ప్రజల ప విత్ర గ్రంథమని ముధోల్ ఎమ్మె ల్యే పవార్ రామరావ్ పటేల్‌లి అన్నారు. సోమవారం అంబే ద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, బైంసాలో బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి, ని వాళులర్పించి, ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంబేద్కర్ ఆశయ సాధన కో సం పాటు పడుతున్నారని, ఆయన చేసిన సేవ ప్రపంచా నికి చాటాలని, కోట్లాది రూపా యల నిధులు వెచ్చించి, పంచ తీర్థాల పేరుతో అభివృద్ధి చేస్తు న్నారన్నారు. ఏ పార్టీలైనా, ఈ ప్రభుత్వాలైన అంబేద్కర్ గౌర విస్తున్నాయని, తెలంగాణలో గత ప్రభుత్వం సచివాలయా నికి అంబేద్కర్ పేరు నామకర ణం చేయడం, ట్యాంక్ బండ్ వద్ద 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి, మహనీయుని సేవలను గుర్తించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పార్ల మెంట్ లో అంబేద్కర్ చిత్రప టాన్ని ఉంచారన్నారు. న్యాయ మంత్రిత్వ శాఖలో, సుప్రీంకోర్టు లో అంబేద్కర్ విగ్రహం ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. ఆ మహనీయుని వల్లే నేడు దే శం గౌరవప్రదమైన ప్రజాస్వా మ్యదేశంగా వెలు గోందుతుం దన్నారు. ప్రతి ఒక్కరు ఆయన సూచించిన మార్గంలో నడుచు కోవాలన్నారు.



## వక్ఫ్ బిల్లు రద్దు చేయాలి

### ఎమ్మెల్సీ ఆమెర్ ఆలీ ఖాన్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసు కువచ్చిన వక్ఫ్ బిల్లు ను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అమీర్ ఖాన్ డిమాం డ్ చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు కు వ్యతిరేంగా ముస్లింలు చేప ట్టిన నిరసనకు ఎమ్మెల్సీ ఆమీ ర్ ఆలీఖాన్ సంఘీభావం తెలి పారు. సోమవారం ఆదిలాబా ద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఆ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డితో కలిసి నిరసన ప్రదర్శన లో ఆయన పాల్గొన్నారు. చాం దా (టీ) దర్గా ఆవరణలో నిర్వ హించిన ఆందోళనకు భారీ సం ఖ్యలో ముస్లింలు కాంగ్రెస్ శ్రేణు లు హాజరయ్యారు. ముస్లింల ను అన్యాయం చేసే ఈ బిల్లు సవరణను వెంటనే ఉపసంహ రించుకోవాలని కేంద్రంలోని బీ జేపీ సర్కార్ కు నేతలిద్దరు డి మాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు ము స్లీం మైనారిటీ నాయకులు త దితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జెండాలకు అవమానం

### పిప్రి గ్రామంలో భీమ్ జెండాలను డ్రైనేజీలో పడేసిన గుర్తుతెలియని దుండగులు

బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి ఏప్రిల్ 14 బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామంలో అంబేద్కర్ జెండాలకు అవమానం జరిగింది. జయంతి కి ముందురోజు అయిన ఆదివారం రాత్రి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యువత అల%శీ%కరించిన భీమ్ జెండాలను గుర్తు తెలియని వ్యక్తులు అందాజా సమయం12:40"ని" సమయంలో బయటికి వెళ్లి అలంకరణ చేసిన బీం జెండాలు చూసేసరికి భీమ్ జెండాలు మురికి కాలువలోపడేసి తొక్కబడి ఉన్నవి. గుర్తు తెలియని వ్యక్తులు చేసిన ద్దుచర్య కు , ఆగ్రహం వ్యక్తం చేసిన భీమ్ యువకులు 100కి కాల్స్ చేయగ సోమవారం స్థానిక పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. దుండగుల పై కఠిన చర్యలు చేపట్టే వరకు మేం ఊరుకోమ్,ఉద్యమం ఆగదు అని స్థానిక యువకులు పట్టు పట్టారు. దీనిపై చర్యలు చేపట్టాలని ఉదయం ధర్నా చేపడతాం అన్నారు. ఇది ఇలా ఉండగా అగ్ర ఆకతాయిలు ఈ ఘటనకు కారకులు అన్నట్లుగా తెల్సింది. బోథ్ సీఐ వేంకటేష్, బజార్ హత్నూర్, ఇచ్చోడ ఎస్ ఐ లు వచ్చి ఉద్రిక్తంగా ఉన్న ప్రదేశంకు చేరుకొని పోలీస్ విచారించగా పలువురు గ్రామస్తులు ఒక పిచ్చోడు నాలుగు రోజుల నుండి రాత్రింబవళ్లు తిరుగుచున్నాడు కావున ఆ యొక్క పిచ్చోడు కూడా చేసి ఉండొచ్చు అని గ్రామస్తులు తెలియపరుస్తున్నారు. అంబేద్కర్ సంఘస్తులకు శాంతింప చేసి పోలీస్ బందోబస్త్ నడుమ సీఐ అంబేద్కర్ జెండా ఆవిష్కరణ చేసి జయంతి వేడుకలు జరిపిపించారు. ఈ మేరకు బందోబస్తులో భాగంగా ఇటువైపుగా వచ్చిన బోత్ సీఐ వెంకటేష్ చేతుల మీదగా అంబేద్కర్ జెండాను యూత్ సభ్యులు ఆవిష్కరణ



చేయించారు. కార్యక్రమంలోసీఐ. బజార్హత్నూర్. ఇచ్చోడ ఎస్సైలు. కానిస్టేబుల్లు. సిబ్బందిసాయంత్రం ర్యాలీ ముగిసే వరకుబందోబస్తులో ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి) ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వే డుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మొదట పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చి త్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. అనంతరం విగ్రహం కు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్లెం నా రాయణరెడ్డి, బోథ్ నియోజక వర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, మం డల జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్, నడికుంట ఆశన్న, టౌన్ ప్రెసిడెంట్ విజయ సింగ్, మోసిన్ ఖాన్, ఎస్ కె పారుక్, మాజిద్ ఖాన్, షఫీ హైమద్, మాధవ్, తదితరులు పాల్గొ న్నారు.

## దర్గాను సందర్శించిన ఎమ్మెల్సీ ఆమెర్ ఆలీఖాన్



ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి) జైబాపు జై భీం జైసంవిధాన్ తో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం లో పాల్గొనేందుకు ఆదిలాబాద్ కు విచ్చేసిన ఎమ్మెల్సీ ఆమీర్ ఆలీఖాన్ అసెంబ్లీ ఇంచార్జి కం ది శ్రీనివాస రెడ్డి తో పాటు కాం గ్రెస్ శ్రేణులతో కలిసి చాందా (టీ) లోని రాజన్ షావలి దర్గా ను సందర్శించారు. దర్గాలో ప్రా ర్థనలు నిర్వహించి చాదర్ పూ ల్ సమర్పించారు. పలువురు ముస్లీం నాయకులు వక్ఫ్ అ మెండ్మెంట్ బిల్ కు నిరసనగా అతిథుల చేతులకు నల్లరిబ్బ న్లు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ శ్రే ణులు, ముస్లీం మైనారిటీ నా య కులు తదితరులు పాల్గొ న్నారు.



## ప్రపంచ దార్శనికుడు, భారత దేశ కీర్తి పతాక అంబేద్కర్

### కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి) భారతదేశాన్ని లౌకిక, గణతం త్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీ ర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ అనుసరించి న కార్యాచరణ మహోన్నతమై నదని తెలంగాణ కిసాన్ కాంగ్రె స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. భారతరత్న డాఎం బి.ఆర్ అంబే ద్కర్ జయంతి సందర్భంగా ఆ దిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన విగ్ర హానికి పూలమాలలు వేసి ఘ నంగా నివాళులు అర్పించారు. అయన దేశానికి చేసిన సేవల ను స్మరించుకున్నారు. ఈ సం దర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ దేశానికే అత్యుత్తమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్ట ర్ బిఆర్ అంబేద్కర్ ఒక విజ నరీ లీడర్ అని, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహానీయు డని అన్నారు. ఆయన రా జ్యాంగం ద్వారా భారత దేశా నికి సమానత్వం, స్వేచ్ఛ, సౌ భ్రాతృత్వం వంటి గొప్ప విలువ లను అందించారని అన్నారు. ఈ రోజు మనం ఆయన సిద్ధాం తాలను స్మరించుకోవడమే కా కుండా, సమాజంలో వివక్షను అంతం చేసి,అందరికీన్యాయం అందేలా కృషి చేయాలని పిలు పునిచ్చారు. అంబేద్కర్ ఆలో చనలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని, విద్యా, ఉపాధి, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన మార్గంలో ప్ర తి ఒక్కరూ నడవాలని,మన దేశ పురోగతి అంబేద్కర్ ఆశ యాల సాకారం లోనే ఉంద న్నారు. తెలంగాణ ప్రజా ప్రభు త్వం వెనకబడిన వర్గాల సంక్షే మానికి కట్టుబడి ఉండి వారి అభివృద్ధికి బాటలు వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు,ఆదిలాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు న హీద్,,మాజి ఎంపిపి గోవర్ధన్, సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, విజయ్, అలీంఖాన్, ఫె రోజ్ ఖాన్, మహ్మద్ వసీము ద్దిన్, ప్రభాకర్, బాలకృష్ణ, ఎస్ కె రహీం, ఎండి ఆఫ్సర్, వెంక టేష్, శ్రీనివాస్ ముర్తుజా, సె ముల్లాఖాన్ అడెల్లు,మన్సూర్ భాయ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చదువే ముఖ్యం

**ఎమ్మెల్సీ ఆమెర్ ఆలీఖాన్**

**మహిళలు చక్కగా చదువుకో వాలి - కంది శ్రీనివాస రెడ్డి**

**అంబేద్కర్ చౌక్ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** ఏ కులమైనా ఏ మతమైనా చదువొక్కటే మనిషిని మని షిగా నిలబెడుతుందని, దళిత మేధావి అంబేద్కర్ మహాను భావుడు ఆ చదువు ద్వారానే అంత స్థాయికి ఎదిగారని ఎ మ్మెల్సీ ఆమెర్ ఆలీ ఖాన్ అ న్నారు. ఎస్సీ కార్పోరేషన్ ఆ ధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ లో నిర్వహించిన సమావేశానికి ఆ యన ఆదిలాబాద్ కాంగ్రెస్ పా ర్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీని వాస రెడ్డి తో పాటు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి హాజరయ్యా రు. చదువుకుంటే మంచి ఉ ద్యోగం పొంది సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందవచ్చ న్నారు. అటు తల్లి దండ్రులు తమ ఆడపిల్లలను కూడా చ క్కగా చదివించాలని కంది శ్రీని వాస రెడ్డి అన్నారు. ఆడపిల్ల లకు వయసు రాగానే పెళ్లి చేస్తే తమ బరువు బాధ్యత తీరిపో తుందని తల్లిదండ్రులు భావి స్తారని ఈ విషయంలో మార్పు రావాలన్నారు. మగ వారితో సమానంగా ఆడ పిల్లలకు కూ డా ఉన్నత చదువులు చెప్పిం చాలని కోరారు. అనంతరం అంబేద్కర్ పాటల సీడీని ఆవి ష్కరించారు. గ్రూప్-1 లో ఉత్తీ ర్ణత సాధించిన దళిత యువ కుడిని ఈ సందర్భంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజక వర్గం లోని కాంగ్రెస్ శ్రేణులు ఐఎన్ టీయూసి నాయకులు, యువ జన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు దళిత సంఘాలు పలు అంబేద్కర్ సంఘాల నా యకులు తదితరులు పాల్గొ న్నారు.



## మహారాష్ట్ర దేశిదారు అమ్ముతున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** భీంపూర్ మండలం అర్లి(టి) మందపల్లి గ్రామంలో దేశీదారు అమ్ముతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు జైనథ్ సిఐ డి.సాయినాథ్,ఏఎస్ఐ సిరాజ్, ముంతాజ్, కానిస్టేబుల్స్ మధు కర్, రవీందర్ లతో కలిసిమహా రాష్ట్ర మాండ్వీ నుండి అక్రమం గా దేశీ దారు తీసుకు వస్తున్న ఆత్రం లక్ష్మణ్, ఆశిష్ జైస్వాల్, కుంబెకర్ ప్రభాకర్, ఆత్రం కృష్ణ లను అదుపులో తీసుకొని వా రి వద్ద నుండి 196 దేశి ధారు బాటిల్లను సీజ్ చేయడం జరి గిందని అన్నారు. వారిపై పలు సెక్షన్ కింద కేసు నమోదు చే యడం జరిగిందని,మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలలో పటిష్ట ని ఘా ఏర్పాటు చేయాలని,జిల్లా లో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టవద్దని, జిల్లాలో ఎక్కడ దేశిధారు, పేకాట, మట్కా, గు ట్కా, గంజాయి వంటి అసాం ఘిక కార్యక్రమాలకు తావు లే కుండా కఠిన చర్యలు తీసుకో వాలని, అట్టి వారిపై ఉక్కుపా దం మోపాలని అదిలాబాద్ జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ సూచనల మేరకు మహా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో నిఘా పటిష్టం చేసినట్లు డిఎ స్పి ఎల్.జీవన్ రెడ్డి ఆధ్వర్యం లో అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతూనట్లు జైనథ్ సిఐ డి.సాయినాథ్ తెలిపారు. దేశిదారు అమ్ముతున్న నలుగు రిని పట్టుకున్న జైనథ్ సి.ఐ డి. సాయినాథ్, ఏఎస్ఐ సిరాజ్ , ముంతాజ్ కానిస్టేబుల్స్ మధు కర్, రవీందర్, దినేశ్ ,సంజయ్ లను డిఎస్పీ జీవన్ రెడ్డి అభి నందించారు. మండలంలో ఎ క్కడైనా దేశీధారు, పేకాట, మ ట్కా,గంజాయి వంటి అసాం ఘిక కార్యకలాపాలు సాగుతు న్నట్లయితే సమాచారం (జైనథ్ సి.ఐ 8712659916, భీంపూర్ ఎస్ఐ 8712659931లకు) ఇవ్వగలరని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సి.ఐ డి.సాయినాథ్ తెలిపారు.

# అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**సమాజంలో అన్ని వర్గాల ప్రజ లకు సమన్యాయం అందించే విధంగా రాజ్యాంగ కల్పన చేసి న వ్యక్తి అంబేద్కర్**

**ప్రజాస్వామ్య దేశానికి అతిపెద్ద రాజ్యాంగం రచించడంలో డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్యు డు**

**ప్రపంచంలోనే అతిపెద్దది భార త రాజ్యాంగం**

**జిల్లా ప్రజలందరికీ రాజ్యాంగ క ర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 13 4వ జయంతి శుభాకాంక్షలు తె లియజేసిన జిల్లా ఎస్పీ**

**డిపిఓ కార్యాలయంలో అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ 134వ జయంతి సంద ర్భంగా ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్ర జలందరికీ డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ 134వ జయంతి సంద ర్భంగా శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత రా జ్యాంగం ప్రపంచంలోనే అతి పె ద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండ డానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి. ఆ ర్ అంబేద్కర్ అని కొని యాడా రు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి పా టుపడిన వ్యక్తి గా అభివర్ణిం చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ చిత్తశుద్ధి కారణంగా ప్రస్తు తం సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిం చడం జరిగిందని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాల కు సమాన గౌరవం కల్పించే ది శగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గా అభివర్ణించారు. ఈ సంద ర్భంగా అంబేద్కర్ చిత్ర పటా నికి అదనపు ఎస్పి బి సురేంద ర్ రావు, డిఎస్పి పోతారం శ్రీని వాస్, ఎల్ జీవన్ రెడ్డి లు పూ లను సమర్పించి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సిబ్బంది, పోలీసు అధి కారులు, తదితరులు పాల్గొ న్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెస్రం భాస్కర్**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెస్రం భాస్కర్ అన్నారు. ఆది లాబాద్ రూరల్ మండలంలోని ఆర్లీ బి నిషాన్ ఘాట్ గ్రా మం లో 134వ అంబేద్కర్ జయం తిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా సీపీఐ జిల్లా కార్యవర్గ స భ్యులు మెస్రం భాస్కర్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించి న అనంతరం మెస్రం భాస్కర్ మాట్లాడుతూ ప్రజలందరికీ 13 4 వ అంబేద్కర్ జయంతి శు భాకాంక్షలు తెలిపారు. అంబే ద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మిం చారని, అనేక కష్టాలను ఎదు ర్కొని ఉన్నత విద్యను అభ్య సించారని అన్నారు. నాడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పుణ్యమే నేడు దేశంలో అమ లవుతున్న సంక్షేమ ఫలాలు అన్నారు. దేశ ప్రజల బతుకు లు మార్చిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ప్రపంచ మేధావి అని, దేశం గర్వించ ద గ్గ వ్యక్తి అంబేద్కర్ అని అన్నా రు. దేశంలో కుల, మతాలకు, అతీతంగా, సమన్యాయం క ల్పిస్తూ, అన్ని వర్గాల అభివృద్ధి కొరకు, దేశ అభివృద్ధి కొరకు, భావితరాల భవిష్యత్తు కొరకు ముందస్తు ఆలోచనలతో అంబే ద్కర్ భారత రాజ్యాంగం రాయ డం జరిగిందన్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కొరకు, ప్రజా స్వామ్య పరిరక్షణ కొరకు, రా జ్యాంగ రక్షణ కొరకు, అసమా నతలు లేని దేశ సమైక్య కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. నేటి యువత, వి ద్యార్థులు ప్రభుత్వ చట్టాల పైన, పథకాల పైన అవగాహన పెంచుకుంటూ ఉన్నతంగా ఎది గినప్పుడే దేశ అభివృద్ధికి దో హద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గేడంపోచ్చిరాం, సంగీత, షబానా, మెస్రం సచి న్, కృష్ణ, ని షాన్ ఘాట్ ప్ర జ లు తదితరులు పాల్గొన్నారు.

### చాందా (టి) లో బోరంచు శ్రీకాంత్ రెడ్డి....

చాంద - టి గ్రామంలో రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఘణంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చాంద - టి గ్రా మంలో ఏర్పాటుచేసిన రా జ్యాంగ నిర్మాత డా. బిఆర్ అం బెద్కర్ విగ్రహావిష్కరణ కార్య క్రమం ఎంతో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై బాబా సా హెబ్ విగ్రహానికి పూలమా ల లు వేసి నివాళులు అర్పించా రు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంబెద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు,ఆదిలాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు న హీద్ , మాజి ఎంపిపి గోవర్ధన్, సీనియర్ నాయకులు నవీన్ రె డ్డి,విజయ్, మహ్మద్ వసీము ద్దిన్, ప్రభాకర్, బాలకృష్ణ,ఎస్ కె రహీం, ఎండి ఆఫ్సర్, వెంక టేష్, శ్రీనివాస్, ముర్తుజా, సె ముల్లాఖాన్, అడేల్లు, మన్సూ ర్ భాయ్, బాలకృష్ణ తది తరు లు పాల్గొన్నారు..



## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత డా క్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని ఐటిడిఏ ప్రా జెక్టు అధికారి ఖుష్బూ గుప్త పి లుపు నిచ్చారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జ యంతిని పురస్కరించుకొని సో మవారం ఐటీడీఏ ఉట్నూర్ కార్యాలయ ఆవరణలో అంబే ద్కర్ చిత్ర పటానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త పూలమాల వేసి ఘనంగా ని వాళు లర్పించారు.భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉ త్సవాల సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం లో సోమవారం ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘ నంగా నివాళులర్పించిన అ నంతరం మాట్లాడుతూ భార త రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బా బా సాహెబ్ అంబేద్కర్ ఆశ యాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సా గాలని అన్నారు. నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్. అంబే ద్కర్ పోషించిన పాత్ర వెలకట్ట లేనిదని సమాజంలో అంటరా నితనం, బానిసత్వం, అస్పృ శ్యతల నిర్మూలనకు,వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత తనకే దక్కుతుందని అన్నా రు. అందరూ సమానంగా,ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేష న్ లు, అన్ని వెనుకబడిన వర్గా లకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పోరాటమే అని, విద్య వ్యక్తిగత అభివృద్ధి, స మాజ మార్పు, సమానత్వం సాధించడంలో కీలకమైన సా ధనమని విశ్వసించి, వారు ఇచ్చిన విద్య ప్రాముఖ్యతను మనం కూడా అనుసరించి, స మాజంలో అభివృద్ధి సాధించ డంలో భాగస్వామ్యం కావాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాట నడుచుకోవాలి

### రాజ్యాంగ నిర్మాత డా, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ.. పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపించిన మార్గంలో నడిచిన ప్పుడే దేశం సన్మార్గం లో ఉం టుందని, ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ లు పిలుపు నిచ్చారు. సోమవారం అదిలాబాదు రూరల్ మండలం చాందా(టి) గ్రామంలో సమిష్టి గ్రామ ప్రజల సమన్వయంతో అంబేద్కర్ యూత్ వెల్ఫర్ అ ధ్యక్షులు పోతరాజు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ మేధావి రాజ్యాంగ ని ర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎ మ్మెల్యే పాయాల్ శంకర్, ఎంపీ గోడం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం పి గోడం నగే ష్ మాట్లాడుతూ ప్రపంచం గ ర్వించదగ్గ మేధావి అట్టడుగు అనగారిన వర్గాలకు వెలుగు దీపమై ఈ భారతదేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం తో కూడిన ఒక గొప్ప రాజ్యాంగాన్ని రాసి హక్కులను ప్రసాదించిన మహ నీయులు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఈ గ్రా మంలో విగ్రహావిష్కరణ చేయ డం చాలా సంతోషంగా ఉంద ని, వారి ఆశయాలు లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ఈ దేశంలో అన్ని వర్గాల సంక్షే మాన్ని దూర దృష్టి కోణంతో ఆలోచించి స్వేచ్ఛ వాయువులను ప్రజలందరికీ పంచిన మ హనీయుడు అంబేద్కర్ అని ఈరోజు ఈ పదవులు మేము అనుభవిస్తున్నామంటే అలాం టి మహనీయులు రాజ్యాంగ బద్ధంగా అవకాశాలను దళిత బహుజన వర్గాలకు కల్పించ డం వల్లనే సాధ్యమైందని గుర్తు



చేస్తూ వారు కలలుగన్న ఆశ యాలు, లక్ష్యాలకు అనుగు ణంగా ప్రతి ఒక్కరు నడుచు కున్నప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించినట్టు అని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి విగ్రహం ఏర్పాటు చేయ డం పట్ల అంబేద్కర్ విగ్రహం కమిటీని అభినందిస్తూ మరో సారి 134వ జయంతి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర నాయకులు కూడా ల స్వామి, జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్, రూరల్ మండ ల అధ్యక్షులు తరుడి శంకర్, సాకిపల్లి దేవన్న, రెంజర్ల రాజు, తరుడీ హన్మాండ్లు, సర్పంచ్ దరట్ల భాస్కర్, ఎంపిటిసి బోడ గారి శ్రీనివాస్, పేర్క సత్యం, క ప్రే మారుతి, సిందే ప్రమోద్, గు ర్రాల ఆశన్న జిల్లపల్లి నవీన్ గజ్జల శంకర్, అశోక్ గ్రామస్తు లు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి అంబేద్కర్ జన్మదినం

### నివాళులర్పించిన నేతలు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్సీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫీ సు ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీ నియర్ నాయకులు కూడాల స్వామి మాదిగ మాట్లాడుతూ ప్రపంచ మేధావి రాజ్యాంగ ని ర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరి గిందని అన్నారు. సమాజంలో అసమానతలు లేని సమాన త్వం కోసం పూలేను ఆదర్శం గా తీసుకొని పోరాటం చేసి ఈ దేశానికి స్వేచ్ఛతో కూడిన రా జ్యాంగాన్ని రాసి అందించిన మహనీయుడు అంబేద్కర్ అ ని,వారి ఆశయాలు, లక్ష్యాలు సాధించడం కోసం ప్రతి ఒక్క రూ వారి జయంతులు వర్ధంతి లే నాడు మాత్రమే స్మరించు కో కుండా నిరంతరం వారు కలలు గన్న సమాజ స్థాపన కోసం స్వ తంత్ర భావజాల శక్తిగా ఎదిగి అసమానతలు తొలగిపోయి రాజకీయ మూలాలు మన వ ర్గాలకు అందినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించి న వాళ్ళం అవుతాం కావున వారి అడుగుజాడల్లో ప్రతి ఒ క్కరు నడుస్తూ ముందుకు వె ళ్లాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తూ మరోసా రి వారికి ఎమ్మార్పీఎస్ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు గజ్జల శంకర్ మా దిగ, సందూరి వినయ్ సాగర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యద ర్శి జిల్లా పేల్లి నవీన్, బరు కుం టా సుభాష్ కొత్తపల్లి రాజేశ్వర్, గుర్రాల ఆశన్న మాదిగ, అన్న పాక అశోక్ మాదిగ, కడదార పు భూమన్న మాదిగ ఉద్యోగ సమైక్య నాయకులు బడుగు గంగయ్య , దోమకొండ సుధాక ర్, రమేష్ పెంటపర్తి ఉషన్న రాచర్ల నారాయణ పోచన్న, అట్లా అశోక్, గణేష్ తదిత రు లు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ పట్టణంలోని బె ల్లూరి అయ్యప్ప స్వామి ఆల యంలో అదిలాబాద్ బిజెపి ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం ప్రత్యే క పూజలు నిర్వహించారు. మ లయాళ సాంప్రదాయంలో భాగంగా నిర్వహించిన విషు పూజలో ఎమ్మెల్యే, ఎంపీ తో పాటు బిజెపి నేతలు పాల్గొన్నా రు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి వచ్చిననేతలకు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి లక్ష్మీ విలాస్ సెట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధా న పూజారి సంతోష్ శర్మ చేతు ల మీదుగా పూజలు నిర్వహిం చగా, కౌట ప్రభాకర్ రెడ్డి, ఉపేం దర్ రెడ్డి ల భజన బృందం ఆక ట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో ఆలయ గౌరవ అధ్యక్షులు దారుట్ల జీవన్, ప్రధాన కార్యద ర్శి దాముక రవి, నరేష్, గురు స్వాములు గణేష్, మహేందర్, విజయ్, సుబ్బన్న, అన్నోజుల శ్రీనివాస్, మోహన్, లక్ష్మణ్, యువరాజ్, తోట సంతోష్ తది తరులు పాల్గొన్నారు.



## నేటి తరానికి దార్శనికుడు బాబాసాహెబ్ అంబేద్కర్

**నార్నూర్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న,పరమ పూజ్య డా. బాబాసాహెబ్ అంబేద్కర్ లి నేటి తరానికి దారి చూపే దర్శనికుడని లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్ అభివర్ణించారు. 134వ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పంచరంగి జెండావిష్కరణ చేశారు. అంబేద్కర్ చౌక్ నుండి బుద్ద భూమి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించి స్వేచ్చను అందించారని అన్నారు. అంబేద్కర్ స్పూర్తితో ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని యావతకు సూచించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్ జాదవ్, %జ్ఖుంఎ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మాజీ జెడ్పిటిసి హేమలత బిరుజులాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు, బాలాజీ కాంబ్లే,డైరెక్టర్ దుర్గే కాంతారావు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శివ జాడే, మాజీ సర్పంచ్ జమున నాయక్, పవార్ దేవిదాస్, విజయ్ చాలూర్కర్, కేశవరావు లోఖండే,దుర్గే కేశవ్,సురేందర్, చంద్రశేఖర్ లోకండే, అన్నా భావు సాఠె కమిటీ అధ్యక్షుడు కోర్రల మహేందర్,మాజీ వార్డ్ మెంబర్ శాంతరావు, జాడీ విజయ్,ప్రశాంత్, దుర్గే గుణవంత్ చాలూర్కర్ ప్రశాంత్,అనిల్ దుర్గే,సునీల్, రాజేందర్, సాయి, భీంరావ్ చాలుర్కర్, జకీర్, నిర్మల బాయి, మీనాబాయి, చంద్రకళ,మాయాబాయి, అంబేద్కర్ యూత్ యువకులు, విశాఖ మహిళా సంఘం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బి.ఆర్ అంబేద్కర్ కీర్తిని కేంద్ర రాష్ట ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి

### మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 14, (ప్రజా జ్యోతి )** భారత రాజ్యాంగ నిర్మాత డాక్ట ర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆ శయాలు, లక్ష్యాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వి స్మరిస్తున్నాయని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ మంత్రి జోగు రామన్న విమర్శిం చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి జోగు రామ న్న మొదట పార్టీ కార్యాలయం నుండి పట్టణ పుర వీధుల గుం డా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. పెద్ద ఎత్తున ని నాదాలతో హెూరోత్తించారు. అంబెద్కర్ ఆలోచన విధానం తో నేడు ప్రత్తెక తెలంగాణ సి ద్ధింప బడిందన్నారు.



## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ

**కడెం,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** జై బాపు, జై భీమ్, జై సంవి ధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గాభవాని ఆ ధ్వర్యంలో కడెం మండల కేం ద్రంలోని ఎస్బిఐ కమాన్ నుం డి, అంబేద్కర్ విగ్రహం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతిని ఘణం గా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం, దేశ ఆర్థిక అభివృద్ధి కోసం, 75 సంవత్సరాల స్వాతంత్రం దే శంలో భారతదేశానికి అనేక సే వలు అందించిన ఘనత కాంగ్రె స్ పార్టీదేనన్నారు. బిజెపి నా యకులు మత పరమైన రాజ కీయాలు చేస్తున్నారని ఆరోపిం చారు. అంబేద్కర్ ఆలోచన వి ధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చరిస్తుందన్నారు. గాంధీ, అంబే ద్కర్ ఆశయాలను ప్రతి ఒక్క రు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు గంగవ్వ, సురేఖ, నుస్రత్ ఫాతి మా, శారద తదితరులు పాల్గొ న్నారు.